

# మలుపు

ఉలాపు బాలకేశవులు

**భార్య ముఖం కళావిహీనంగా వుండడాన్ని గమనించిన దివాకరుడికి కాస్త వ్యధ కలిగింది. కానీ ఆశ్చర్యంగా అనిపించలేదు. కారణం ఏమిటంటే ఆ రోజు సాయంత్రం పిక్చర్‌కి వెళ్ళాలని ముందే అనుకున్నారు. అతను ఇంటికి వెళ్ళేసరికి ఏడు గంటలు దాటి పోయింది.** గాయిత్రి నొచ్చుకుంటుందన్న విషయంలో సందేహమేమీ లేదు. కానీ ఆమె అదేమీ వ్యక్తం చేయలేదు. మౌనంగా కాఫీ అందించింది. అతడు ఆమె దగ్గరగా వచ్చి అక్కున చేర్చుకుని, "కోపమా గాయత్రీ!" అని అడిగాడు గోముగా. ఆమె మాట్లాడలేదు. అతడామె గడ్డాన్ని పైకెత్తాడు. ఆమె కళ్ళల్లో నీళ్ళు నిండాయి. పెదవులు కంపించాయి. "ఛీ ఇంత మాత్రానికే ఇలా అయిపోతే ఎలా?" అంటూ ఆమెని బలంగా కౌగలించుకుని, పెదవులు చుంబించాడు. కళ్ళనుండి రాలిన కన్నీళ్ళని తన చేతుల్తో తుడిచాడు.

"రేపు తప్పకుండా వెళ్దాం ఏం?" అన్నాడు.

ఆమె కళ్ళొత్తుకుంది. "ఇవాళ ఆదివారం .. త్వరగా వస్తారనుకున్నాను. విడి రోజుల్లో మీరు డ్యూటీ ముగించుకుని వచ్చేసరికి ఎనిమిది దాటిపోతుంది.." అంది గాయిత్రి.

"లేదు గాయిత్రీ రేపు ఎలాగైనా వీలు చేసుకుని వస్తాను" అన్నాడతను. ఆమె మళ్ళీ మాట్లాడలేదు. "సరేనా?" అని ఆమె గడ్డాన్ని పైకెత్తాడు.

"..సరే" అందామె ప్రసన్న వదనంతో.

ఆమె కోపం పోగొట్టడం చాలా సులువని ఈ రెండేళ్ళ అనుభవంలో తెలుసుకున్నాడు దివాకర్. పెళ్ళయిన మొదటి రోజుల్లో నాలుగు లక్షల కట్నం ఫియట్‌కారు పుచ్చుకున్నాననే జంకు వుండేదతనిలో. వాటిని తెచ్చాననన్న గర్వం తాలూకు చిహ్నాలేమైనా ఆమెలో వుంటాయేమో! తనని లోకువ చేస్తుందేమోనన్న బెంగ అతనిలో వుండేది. ఆమె ముఖం చూసినప్పుడల్లా కట్నం సంగతే గుర్తొచ్చి ముల్లుతో గుచ్చినట్టుయ్యేది. కానీ, గాయిత్రి అలాంటి ఆలోచనలని మనసులోకి రానిచ్చే రకం కాదని తెలియడానికి ఎక్కువ రోజులు పట్టలేదు. సుతిమెత్తని మనసామెది.

కల్లాకపటం ఎరుగని గంగిగోవు లాంటి మనిషి గాయిత్రి. ఆమెపట్ల రవ్వంత జాలి కూడా కలగసాగిందతనికి. ఆమె తనని ఆరాధిస్తోం దని, పూజిస్తోందని అర్థమైందతనికి. ఇది కాస్త అతిగానే కనిపించినా ఆమె ఆరాధనా భావాన్ని చులకన చెయ్యటానికి వీల్లేనంత స్పష్టంగా వుండేది. తను మరీ అందగత్తె కాదని ఆమెకి బాగానే తెలుసు అనుకున్నాడతడు. తనా, ఆరడుగుల ఆజానుబాహువు. స్పుర ద్రూపి. తన తెల్లటి ఒంటిరంగు ముందు గాయిత్రి మరీ నల్లగా కనిపిస్తోంది. తన ఈ రూపాన్ని ఏ స్త్రీ కాదనగలదు? తనకి ముప్పయ్ యేళ్లంటే ఎవరూ నమ్మరు. మీరు చాలా యంగ్‌గా కనిపిస్తారు. పాతికేళ్ళకంటే ఎక్కువ వున్నా యనే అనిపించరు అంటారు చాలామంది. అలా చూడబోతే ఇరవై రెండేళ్ళున్న గాయిత్రి ఇంకాస్త పెద్దదాన్లాగే అనిపిస్తుంది. ఎనిమిదేళ్ళ తేడా వుంది ఇద్దరికీ. అదేమంత ముఖ్యమైన విషయంగా పరిగణించలేదతడు. కానీ, ఆమె సాధు స్వభావం, భర్తని దైవంలా చూసే మనస్త త్వం అతన్ని లోలోపల ముల్లులా గుచ్చుతోంది. ఇంతటి సాధుస్వభావం, అర్పణాభావం, విప రీతమైన ఆరాధనా భావం వుండకుండా వుంటే బాగుండేది అనుకునేవాడు.

"రోజంతా ఇంట్లోనే వుండి వుండి చిరాగ్గా వుంది. అలా బయటకి వెళ్లొద్దామా" అంది గాయత్రి. "సరే ఎక్కడికెళ్దామో నువ్వే చెప్పు. గోల్కొండ కోట వైపు వెళ్దామా చాలా రోజులు అయింది కదూ! అటు వెళ్ళి వచ్చేటప్పుడు మంచి రోమాంటిక్ క్యాసెట్ తెచ్చుకుందాం. సరే. నువ్వు రెడీనే కాదా! నేను బట్టలు మార్చు కొస్తానుండు.." అని ఆమె బుగ్గ గిల్లి లోపలకి వెళ్ళాడు.

రెండు రోజుల తరువాత ఉదయం గాయత్రి గ్యాస్ స్టౌవ్ వెలిగించడానికి అగ్గిపుల్ల తియ్యగానే భగ్గున లేచిన మంటలు ఆమెని చుట్టుముట్టాయి. వెంటనే అగ్నిమాపకదళం వాళ్ళకి ఫోన్‌చేశాడు దివాకర్. వాళ్ళు వచ్చేసరికి గాయత్రి మాడి మసైపోయింది. పది, ఇరవై వేల దాకా ఆస్తి కూడా నష్టమైంది.

❊ ❊ ❊

భర్త మొహంలో ఎప్పుడూ స్థిరంగా వుండే ఆనందాన్ని చూసినప్పుడల్లా, ఈ ఆనందం ఎక్క డిది? ఎందువల్ల ఇంత ఆనందంగా వుండ గలుగుతున్నాడు? అని ఆలోచించేది విజయ లక్ష్మి. ఇది అతని వృత్తివల్ల దొరికే ఆనం దమా? లేక తన నుండి అతనికి లభిస్తున్న పరి పూర్ణమైన ప్రేమవల్ల దొరికే సుఖం తాలూకు ఆనందమా? లేక తను తెచ్చిన కట్నం వల్ల కలి గిన ఆనందమా? పెళ్ళయి మూడేళ్ళు దాటాయి. అతని ముఖంలో ఎప్పుడూ నవ్వు మాయమవదు. ప్రసన్న చిత్తం. ఇది ఎప్పుడూ ఇలాగే వుంటే నిజంగా తను అదృష్టవంతు రాలే. తక్కువ మాట్లాడతాడని తప్పిస్తే అతని వల్ల ఎటువంటి అసంతృప్తీ లేదు. "మీరు చిన్న ప్పట్నుంచీ ఇలాగే వుండేవారా?" అని అడి గిందో రోజు. "ఎలా?" అని నవ్వుతూ అడిగాడ తను. "ఇలాగే. మౌనంగా ఎప్పుడూ ఏదో ఆలోచిస్తున్నట్లు.."

"ఏమో మరి. ఇప్పుడు గుర్తు లేదు."

"మీరు పుట్టినప్పుడు కూడా ఏడ్చి వుండరు ఏం?"

"బహుశా ఎక్కువ ఏడ్చి వుండనేమో..."

"మరి మీరు ఎప్పుడూ ఏమిటి ఆలోచి స్తుంటారు?"

"నేను ఏమీ ఆలోచించను విజయా"

"కలలు కంటూ వుంటారా ఏమిటి?"

"ఆ .. ఒక విధంగా ఆ మాట నిజమే."

"ఏమిటా కలలు?"

"నువ్వు నేను పక్షులైపోయి, ఎక్కడా ఆగ కుండా ఎగురుతూ ఈ ప్రపంచాన్నంతటినీ ఓ చుట్ట చుట్టి రావాలని."

"అబ్బ పచ్చి అబద్ధం ఎంత సులువుగా చెప్పగలడు" అనుకుంది విజయ. అతడు అబ ద్ధాలు చెబుతాడని తెలుసామెకు. అబద్ధాలు చెప్పడంలో ఎంత ఆరితేరినవాడంటే అదో కళ లాగ అభ్యసించినట్టున్నాడు. కానీ ఎంత మోహన రూపం. ఎంత అందమైన అమాయక మైన నేత్రాలు. విశాలమైన నుదురు. పొడవాటి ముక్కు. ముద్దుగా వుండే నల్లటి చుబుకం. మంచి రంగు. నవ్వినప్పుడు అందంగా విక సించే ముఖం. అతడు తనని పెళ్ళిచూపుల్లో చూసి ఒప్పుకున్నాడని తెలిసినప్పుడు తన చెవుల్ని తానే నమ్మలేకపోయింది. తండ్రి నువ్వు భాగ్యశాలివమ్మా అన్నాడు. తల్లి ఆనంద భాష్పాలు రాల్చింది.

ఓ వెన్నెల రాత్రి పెరట్లో నూతిగట్టు మీద



జనని సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుక సోమవారం (21.2.05) చెన్నై నగరంలో పొట్టి శ్రీరాములు హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కె.వి. కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషలో ఉన్నంత తియ్యదనం మరే భాషలో లేదని కొనియాడారు. తమిళనాట తెలుగు భాషాభివృద్ధికి జనని చేస్తున్న కృషి మరువ లేనిదని ఆయన అన్నారు. తెలుగుభాష ఔన్నత్యాన్ని పలువురు ఆంగ్లేయులే చాటి చెప్పారని, అటువంటిది మన తెలుగు వారు మాత్రం మాతృభాషపై అంతగా ప్రేమను చూపలేకపోతున్నారని, ఇకనైనా నడుం బిగించాల్సిన అవసరం ఉన్నదని జనని సాంస్కృతిక సంఘం ప్రధాన కార్యదర్శి గుడిమెట్ల చెన్నయ్య అన్నారు. తెలుగు దినపత్రికలను చదవడానికి కూడా కొద్దిమంది వెనకడుగు వేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ప్రియదత్త డిప్యూటీ ఎడిటర్ జె. సత్యనారాయణ, 'జగతి' పత్రిక రచయిత ఎన్నార్ చందూర్, ప్రపంచ తెలుగు సమాఖ్య ఉన్నత కార్యదర్శి బి.ఎస్.ఆర్. కృష్ణ, ప్రముఖాంధ్ర సంపాదకుడు గోటేటి రామారావు, రచయిత కె. రామకృష్ణ, నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కె.బి.ఎస్. శర్మ తదితరులు పాల్గొన్నారు. ముందుగా పేరిశెట్టి భాస్కరుడు స్వాగతం పలకగా చిరంజీవి సాయిశర్వాణి ప్రార్థనాగీతం పాడింది.



## సక్సెస్ కోసం ఎదురు చూపులు!

'ఇష్క్ విష్క్'తో ఆర్భాటంగా అడుగు పెట్టిన బాలీవుడ్ నటి అమృతా రావ్, చాలా కాలానికి మళ్లీ 'మై హూ నా'లో కనిపించింది. ఆ చిత్రం హిట్టయినా అమృతకొచ్చిన అవకాశాలు మాత్రం లేవు. అయితే తను విజయబాటలో నడిచే కాలం ఎంతో దూరంలో లేదనీ, తను కూడా బిజీ హీరోయిన్ అయిపోతానని విశ్వాసాన్ని వ్యక్తం చేసింది అమృతారావ్.

కూర్చుని మాట్లాడుకుంటారు భార్యాభర్తలిద్దరూ. "ఇక ఫ్యామిలీ ప్లానింగ్ చాలు. మనకి పిల్లలు కావాలం"టోంది విజయలక్ష్మి. "అలాగే.. త్వరత్వరగా ముగ్గుర్నో నలుగుర్నో కనేసేయ్.." అంటూ నవ్వాడతడు. అతడు నూతిలోకి తొంగి చూసి, 'చంద్రుడి ప్రతిబింబం ఎంత అందంగా కనిపిస్తోందో' అన్నాడు. విజయలక్ష్మి, తనూ తొంగి చూసి, "అవును ఎంత బాగుందో" అంది. "సరిగ్గా చూడు. ఇటువేపు నక్షత్రాలు కూడా కనిపిస్తున్నాయి" అంటూ క్షణం కూడా ఆలస్యం చేయకుండా ఆమె కాళ్ళని పైకెత్తి తోసేశాడు. పెద్ద అరుపు.. వెంటనే నూతిలో ధాం అని పడిన చప్పుడు విని వాళ్ళమ్మ లోపల నుంచి పరుగెత్తుకు వచ్చింది.

"ఏమిట్రా చప్పుడు?" అంది కంగారుగా.

"విజయ నూతిలో పడిపోయిందమ్మా.. అక్కడ కూర్చోకు.. అని చెబుతూనే వున్నాను. ఏం ఫరవాలేదంటూనే తూలి పడిపోయింది."

❋ ❋ ❋

డాక్టర్ పద్మలత సూటిగా చెప్పేసింది. "డాక్టర్ నాయక్ మనం ఇన్ని రోజులూ హాయిగా వున్నాం కానీ ఇక ఎక్కువ రోజులు ఇలా వుండడానికి కుదరదు. మీరు వివాహితులన్న సంగతి నాకు ముందే తెలిస్తే మన సంబంధం ఇంత దూరం వచ్చేది కాదు. ఆ తరువాతైనా మనం దూరంగా వుండాల్సింది. నేనలాగే అనుకున్నాను కూడా. మీరే పట్టుబట్టారు."

"నిజమే పద్మా! నేను పట్టుబట్టిన మాట నిజమే. కారణం కూడా తెలుసు నీకు. చదువుకునే రోజుల్లోనే మనం ఒకరినొకరు ఇష్టపడ్డాం. ప్రేమించుకున్నామన్నా తప్పు లేదు. కాని ఎందుకో నా ప్రేమని వ్యక్తపరచడానికి అవకాశం దొరకనే లేదు. గుర్తుందా నీకు? ఫస్ట్ యం.బి.లో వున్నప్పుడు పిక్నిక్ వెళ్ళాం. ఆ రోజు ఒక చెట్టు కింద కూర్చుని ఇద్దరం కబుర్లు చెప్పుకున్నాం. ఆ వేళే చెప్పేద్దామనుకున్నాను. కానీ ధైర్యం చాల్లేదు."

"ఎందుకని?"

"మే బి ఐ వజ్ టూ యంగ్. లేదా నువ్వు శ్రీమంతుల పిల్లవన్న కారణం కూడా నా చేత వెనకడుగు వేయించి వుండవచ్చు".

"మీరు తప్పు చేశారు. అప్పుడే మీరు ధైర్యం చేసి వుంటే..."

"మనం అప్పుడే భార్యాభర్తలమయ్యే వాళ్ళం." అంటూ అతను చిరునవ్వు నవ్వి కాస్త ఆగి, "పెళ్ళి అన్నది ఒక్కోసారి మరి అకస్మాత్తుగా జరిగిపోతుంది. రొటీన్ అన్నట్లుగా అయిపోయింది నా పెళ్ళి. నేను వివాహితుడిని అన్న కారణం నిన్ను ప్రేమించడానికి అడ్డుగా నాకెప్పుడూ కనిపించలేదు" అన్నాడు.

"అదలా వుంచండి. ఇప్పుడిహ మీరు భార్యతో వుంటూనే నాతో ఇలాంటి సంబంధాన్ని పెట్టుకుందామనుకుంటున్నారా చెప్పండి."

అతడు మాట్లాడలేదు. "చూడండి డాక్టర్ నాకు ఇరవై ఎనిమిదేళ్ళు దాటాయి. నేనెప్పుడో పెళ్ళి చేసుకోవాల్సినదాన్ని. ఎలాగో ఈ ప్రేమ బంధంలో ఇరుక్కుపోయాను. నేను మిమ్మల్ని గాఢంగా ప్రేమిస్తున్న మాట నిజం. కానీ, ఈ రకంగా ఎల్లకాలం వుండడం సాధ్యం కాదు. నేనో నిర్ణయం తీసుకోవాలి తప్పదు."

"సరే పద్మా మనం పెళ్ళి చేసుకుందాం".

"ఎలా? మీ ఆవిడ?"

"ఆమెని నేను ప్రేమిస్తున్నాననుకుంటున్నావా? ఎలాగో పెళ్ళి జరిగిపోయింది. కానీ నేనింతవరకు నీతో చెప్పుకోలేదుగానీ రెండేళ్ళ నుంచి నరకం చూస్తున్నాననుకో. అదొక పశువు. బుద్ధీ, జ్ఞానం లేని మనిషి. గుణం ప్రవర్తన గురించి చెప్పక్కరనే లేదు. పోనీ అంటే ఇంటికొచ్చినవాళ్ళతో నాలుగు మాటలు మాట్లాడటం కూడా చేతకాదు. నాకు ఏ విధంగానూ సరిపోదు. ఆమె నుంచి విడాకులు పొందితేనే ఓ బ్రతుకంటూ ఏర్పడుతుందని ఎప్పుడో నిర్ణయించుకున్నాను. ఆమెకి డైవోర్స్ ఇస్తే నాకేమీ దుఃఖం కలుగదు. అదీగాక ఆమెకి తల్లి అయ్యే అవకాశాలు కూడా లేవు."

"నిజంగానా? ఆమె డైవోర్స్‌కి ఒప్పుకుంటుందా?"

"ఒప్పుకోక ఏం చేస్తుంది? ఒకప్పుడు ఏమో.. ఇప్పుడు ఒప్పుకు తీరుతుంది. ఒక సంవత్సరంగా ఆమెను ముట్టుకు ఎరుగను నేను.



మనం వుంటే ఇలాగే వుంటాం అని ఎప్పుడో చెప్పేశాను. చాలాకాలంగా మా మధ్యన పెద్దగా మాటలు కూడా లేవు. ఈ రకం బ్రతుకు కావాలని ఆమె మాత్రం ఎందుకు కోరుకుంటుంది?"

"ఈ మాట నమ్మశక్యంగా లేదు డాక్టర్ నాయక్."

"ఇది సత్యం పద్మా! కొద్ది రోజులు ఆగు. నిన్ను చూడకుండా ఒక్క రోజు కూడా బ్రతకలేను నేను. నిన్ను వదిలి వెళ్ళడం అంటే నన్ను చంపటమన్నమాటే. కొంచెం ఓర్పు వహించు."

డాక్టర్ దివాకర్ నాయక్‌కి నిద్ర రావటం లేదు. తాగుడు మోతాదు కాస్త ఎక్కువే అయింది. కానీ ఆ మత్తు నిద్రగా మారటం లేదు. మత్తు బాధపెడుతోంది. పక్కనే మూడో భార్య కమల నిశ్చింతగా నిద్రపోతోంది. ఆమె ముఖం అమాయకంగా కనిపించింది. విజయలక్ష్మి గుర్తొచ్చింది. ఆమె కూడా ఇలాగే నిశ్చింతగా నిద్రపోయేది. తనలాంటి భర్తంటూ దొరికితే ఏ ఆడది మాత్రం ఇలా పక్కన పడుకుని హాయిగా నిద్రపోకుండా వుండగలదు? ఆమె ఒప్పు కుంటుందా, అని అడిగింది పద్మలత. గాయిత్రి ఒప్పుకోడమంటూ వుండదు. అది కలలో మాట. ఇంతవరకు ఆమెకీ విషయం గురించి కొంచెం కూడా తెలియకుండా నెట్టుకు రావడమే గగనమైంది. కొంచెం తెలివి ఉపయోగించి ఆలోచించగల ఆడదయ్యుంటే ఈపాటికి ఎప్పుడో కనిపెట్టేదే. ఈమెని మరో రకంగా దూరం చెయ్యాలి. అదేమీ కష్టమైన పని కాదు. విజయలక్ష్మి విషయంలో ఎవరికీ అసలు సందేహమంటూ రానేలేదు. తనెందుకిలా చేస్తున్నాడు? అన్న ప్రశ్న అప్పుడప్పుడూ అతని మనసుని దొలుస్తూంటుంది. ఒట్టి సంపాదనకోసమేనా? కాదు అనుకుంటాడు ఒక్కొక్కసారి. మంచి జీతం వచ్చే ఉద్యోగం వుంది. బాల్యంలో అతడు కన్న రంగుల కలలన్నీ గాయత్రి, విజయలక్ష్మి తెచ్చిన డబ్బుతో నిజమయ్యాయి. స్వంత క్లినిక్ పెట్టుకోవచ్చు. గవర్నమెంట్ హాస్పిటల్లో ఆనరరీ సర్జన్‌షిప్ తీసుకోవచ్చు. కానీ ఎందుకో అందులో పెద్ద మజా వున్నట్లు అనిపించడం లేదు. పద్మలతని తన దానిగా చేసుకుంటే వాళ్ళ ఏభైలక్షల ఆస్తి, క్యాష్ నగలు అన్నీ కలిపితే కోటికన్నా ఎక్కువే. ఇద్దరూ కలిసి పనిచేస్తే నెలకి పాతిక ముప్పై వేలు సులువుగా సంపాదించవచ్చు. సర్జన్ అంటే దేవుడిలా చూస్తారు జనం. కేవలం అబార్షన్ కేసులతోటే



## అద్భుత సర్జరీ నిర్వహించిన డాక్టర్ వి.మోహనరెడ్డి



కేవలం 700 గ్రాముల బరువుతో, ద్రాక్షపండు సైజులో గల గుండెతో జన్మించిన జెర్రిక్ డిలియన్ అనే పసిబిడ్డకి ఓపెన్ హార్ట్ సర్జరీ విజయవంతంగా నిర్వహించారు భారతీయుడూ, ఆంధ్రుడూ అయిన డాక్టర్ వి. మోహనరెడ్డి. అమెరికాలో పీడియాట్రిషియన్‌గా మంచి పేరు సంపాదించారు డాక్టర్ మోహన్‌రెడ్డి. దక్షిణ కాలిఫోర్నియా డాక్టర్లు చాలా క్లిష్టమైన ఆపరేషన్‌గా దీన్ని పేర్కొన్నారు. కాన్పుకు 13 వారాల ముందే, తక్కువ బరువుతోనూ, ద్రాక్షపండంత మాత్రమే గల హృదయంతో జన్మించిన బిడ్డకి రక్తం సరఫరా చేసే ధమనులు చిక్కుకుపోయి వుండడం వల్ల ఈ బిడ్డ బ్రతకడం సాధ్యం కాదని డాక్టర్లు అన్నారు. అయితే ఆత్మస్థైర్యంతో డాక్టరు వి. మోహనరెడ్డి ఈ అరుదైన శస్త్రచికిత్సను నాలుగు గంటలపాటు నిర్వహించి, బిడ్డను బ్రతికించారు. ప్రస్తుతం ఆ పసిబిడ్డ కోలుకుని ఆరోగ్యంగా వుంది. ఈ అరుదైన శస్త్రచికిత్స 2001లో నిర్వహించగా మూడు సంవత్సరాల ప్రాయంతో ఈ పసిబిడ్డ ఆరోగ్యంగా పెరుగుతోంది. ఈ అద్భుత విజయం సాధించిన డాక్టర్ వి.మోహనరెడ్డి అమెరికాలోని స్టాన్‌ఫర్డ్ మెడికల్ స్కూల్‌లో, పీడియాట్రిక్, కార్డియాక్ సర్జరీ చీఫ్‌గానూ, ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. పసిపిల్లల హార్ట్ సర్జరీలో వీరు ప్రావీణ్యులుగా గుర్తింపు పొందారు.

నెలకి పదిహేను ఇరవై వేలు సంపాదించే వాళ్ళున్నారు. మొత్తం ఓ రెండు మూడు కోట్లు సంపాదించగలిగితే, పెద్ద నర్సింగ్ హోమ్, షాపింగ్ కాంప్లెక్స్, థియేటరో ఏదైనా అద్భుతమైనదాన్ని నిర్మించుకోవచ్చు. తనలాంటి మేధావికి తగిన భార్య డాక్టర్ పద్మలత.

"అనుభవం కోసం గవర్నమెంటు ఆస్పత్రిలో చేరాను గానీ, ఐదేళ్ళ సర్వీసయింది. ఇక వదిలేస్తాను. నాన్నకీ వయసు మళ్ళుతోంది. ఆయనకి కుడి చెయ్యిలా వున్న డాక్టర్ ప్రశాంత్ అమెరికా వెళ్తాడట. ఇక క్లినిక్ నేనే చూసుకోవాలి" అంది. తెలివి, ధైర్యం, రూపం అన్నీ కలబోసిన అపూర్వమైన స్త్రీ పద్మలత. పక్కన ఇలా పడుకుని వుండాల్సింది అలాంటి స్త్రీ గానీ, ఇంటర్ కూడా పూర్తి చెయ్యలేకపోయిన ఈ మొద్దుపిల్ల కాదు. పక్కమీద సగం చోటుని ఆక్రమించటం తప్పించి మరో గొప్పదనాన్ని చూడలేదింతవరకూ. తనని చాలా ప్రేమిస్తుందన్న మాట నిజమేగానీ, అది ప్రేమకన్నా గౌరవం, మెప్పుదల, ఆరాధన అనే చెప్పాలి. తను స్ఫురద్రూపి డాక్టర్ గనుక ఆమె తనని అంతలా గొప్పవాడిగా అనుకోవడంలో ఆశ్చర్యంలేదు.

పదిహేను రోజుల తరువాత డాక్టర్ పద్మలతని చూడ్డానికి వాళ్ళింటికి వెళ్ళాడు డాక్టర్ దివాకర్ నాయక్.

"వారం రోజులుగా హాస్పిటల్‌కి రావడం లేదట."

"అవును సెలవు పెట్టాను. రేపు ఢిల్లీ వెళ్తున్నాను."

"ఢిల్లీనా? ఎందుకు?"

" నా పెళ్ళి సెటిల యింది."

"పద్మా ఏమిటి నువ్వం టున్నది?"

"నిజమే చెప్తున్నాను. డాక్టర్ ప్రశాంతిని పెళ్ళి చేసుకోబోతున్నాను. జాతి వేరు. నిజమే కానీ అదేమంత ముఖ్యం కాదు. వాళ్ళమ్మ, నాన్న కూడా ఒప్పుకున్నారు. వాళ్ళని చూడ్డానికి మేమందరం ఢిల్లీ వెళ్తున్నాము. పెళ్ళి కూడా అక్కడే చేసేసుకుని తిరిగి రావాలని నిర్ణయించుకున్నాం."

"ఏమిటి పద్మా మన మధ్య సంబంధం.. ఇన్నేళ్ళ అనుబంధం."

"వాటన్నిటినీ మర్చిపోండి డాక్టర్ నాయక్? మిమ్మల్ని పెళ్ళిచేసుకునేందుకు చాలామంది ఆడపిల్లలు క్యూలో నిలబడి వుంటారు. మీలాంటి సర్జన్‌ని అల్లుడిగా చేసుకోడానికి ఎంతోమంది ఆడపిల్లల తండ్రులు లక్షలు చేతుల్లో పట్టుకుని సిద్ధంగా వుంటారు."

"పద్మా నువ్వు నన్ను మోసం చేస్తున్నావ్."

"లేదు. మీరేమీ మోసపోలేదు కానీ నేను మోసపోకూడదని నిర్ణయించుకున్నానంతే."

"అంటే?.."

ఓ క్షణం ఊరుకుని పద్మలత అంది "మీ మూడో భార్య ఎలా చనిపోతుందో తెలుసుకోవాలని కుతూహలంగా వుంది నాకు. తప్పకుండా తెలియజేస్తారు కదూ?" ←